తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

గురువారం

19 డిసెంబర్ 2024

పేజీలు : 08

Follow :




## కార్పొరేషన్‌లో విధులు పకడ్బందీగా నిర్వహించాలి..

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. ◆ ఫిబ్రవరి నాటికి నగరంలో వీధిదీపాలకు సోలార్ ప్యానెల్ ఏర్పాటు.. ◆మంచినీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలి.. ◆ మార్చి నాటికి ఆస్తిపన్ను వసూలు కనీసం 95శాతం పూర్తి చేయాలి.. ◆రామగుండం కార్పొరేషన్ పని తీరుపై సమీక్షించిన కలెక్టర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం కార్పొరేషన్ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తిపన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నగరంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సరఫరా చేసే విధంగా పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని, ఫిబ్రవరి నుంచి కనీసం 10 సంవత్సరాల వరకు రామగుండం పురపాలక సంస్థకు ఎటువంటి కరెంట్ బిల్లు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.నగరంలో రూ.కోటి 25 లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 49శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందని, రాబోయే మార్చి నాటికి కనీసం 95శాతం ఆస్తి పన్ను వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లు సోమవారం నుంచి వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న శునకాలు

### కనిపిస్తే కరవడమే

భయాందోళనలో ప్రజలు

వీధి కుక్కలు వాహనాల వెంటపడి పరుగు పెట్టిస్తున్నాయి

గ్రామంలో గుంపులు గుంపులుగా కుక్కలు






**రాయికల్ డిసెంబర్18(జనం సాక్షి):**
రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో గ్రామ సింహాలుగా పిలువబడే శునకాల కుక్కలు సంచారంతో జనం గజ గజ వణికి తీవ్ర భయాందోళనతో బెంబేలెత్తి పోతున్నారు....! వీధి కుక్కల బెడద తప్పేదేన్నడు...! ఇంటి నుండి స్కూలుకు వెళ్తున్నప్పుడు కుక్కలు మీది మీదికి రావడంతో భయాందోళనలకు గురి అవుతున్నారు.కుక్కల బెడదతీవ్రంగా అవుతున్నాయని గ్రామ స్థానికులు వాపోతున్నారు. కనిపిస్తే కరవడమే.. కుక్కలు గుంపులుగా తిరుగుతూ వీధి కుక్కలు వాహనాల వెంటపడి పరుగు పెట్టిస్తే ప్రజలు చిన్నారులను గాయపరుస్తున్నాయని గ్రామంలో గుంపులు గుంపులుగా రోడ్డుపై తిరుగుతూ చిన్న పిల్లలు మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వానదారులను వెంబడించి పరుగు పెట్టిస్తున్నాయని రాత్రి వేళల్లో రోడ్డుపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్డుపై నుంచి వెళ్లే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలను ప్రత్యక స్థలానికి తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.రోడ్డుపైన సంచరించేందుకు జనం భయాందోళనకు గురవుతున్నారు. రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు ఎలా వెళ్లాలో కుక్కలను చూసి భయపడుతున్నారు. ప్రాణాలు పోతున్నాయి సారు పట్టించుకోండి ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే ప్రయాణికులపై తరచుగా శనకాలు దాడి చేస్తున్నాయి. వెంటనే అధికారులు స్పందించి కుక్కల బెడద లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

### టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్

హుజురాబాద్, డిసెంబర్ 18 (జనం సాక్షి ) :
సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఎస్సి వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్, మాజీ జడ్జి షమీమ్ అక్తర్ ను కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వర్గీకరణ పై ఏక సభ్య కమిషన్ చైర్మన్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలు ఉన్నాయని వారి సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందేనని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం వల్ల మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మాలలు తక్కువ సంఖ్యలో ఉండడం వల్ల రిజర్వేషన్ ఫలాలు వారికి మాత్రమే వర్తిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుండి తొలగించాలని భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పులరత్నం, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్



సారయ్య, దళిత నాయకులు మొలుగురు కొమురయ్య, ద్రావిడ మహాసభ కన్వీనర్ రామ్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి రాజయ్య, రొంటాల కుమారస్వామి, శనిగరం భాస్కర్, ఇమ్మడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం శివ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ టి -10 లీగ్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణ




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
కరీంనగర్ టి – 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ ఆధ్వర్యంలో పొన్నం శివ గౌడ్ నేతృత్వంలో కరీంనగర్, మెదక్ నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి 40 క్రికెట్ జట్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం శివ గౌడ్ మాట్లాడుతూ... కరీంనగర్ లోని రా%శీ%పూర్ గిద్దె పెరుమాండ్ల గ్రౌండ్ లో 10 రోజులు హొరా హొరుగా నాలుగు జిల్లాలోని 40 జట్లు క్రికెట్ మ్యాచ్ లో పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన వారికి క్రికెట్ మ్యాచ్ కప్ దాతలు డాక్టర్.బండారు రాజకుమార్, మర్రి సతీష్, బుర్ర జగదీశ్వర్ గౌడ్ లు గెలుపొందిన జట్టుల క్రీడాకారులకు బహుమతుతులను, 100 మంది క్రీడాకారుల ఆనందోత్సాహల మద్య కప్ లను ప్రదానం చేశారు.

# నాణ్యమైన విద్యా అందరికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుంది..

## కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 18, (జనంసాక్షి): విద్యాను పేదవారికి దూరం చేయకూడదని పేదవారికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండడానికి విద్యను చిన్నతనం నుండే అభ్యసించే విధంగా శాశ్వతంగా ఉండాలని ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో రెండు అంగన్వాడీ కేంద్రాలు, రాచర్ల గొల్లపల్లిలో రెండు అంగన్వాడీ కేంద్రాలు, రాజన్నపేటలో ఒక అంగన్వాడీ కేంద్రానికి బుధవారం సిడిపివో గుర్రం ఉమారాణి, ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క అంగన్వాడి భవనానికి 12లక్షల చొప్పున మంజూరు అయ్యాయన్నారు. బాకుర్‌పల్లి ,సేవాలాల్ తండా నూతన గ్రామపంచాయతీ భవనాలకు 20లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.విద్యా వ్యాపారం కాకూడదనే ఉద్దేశంతో శాశ్వత ప్రతిపాదికన బిల్డింగులు నిర్మించాలని మానవ వనరులను అభివృద్ధి చేయడంలో విద్యా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని విద్యాను ఫండమెంటల్‌గా స్ట్రాంగ్ చేయాలనే ఉద్దేశంతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పేదవాడు చదువుకునే విధంగా ప్రభుత్వం పాఠశాలలను తీర్చి దిద్దుతుందన్నారు. 11వేల పై చిలుకు ఉపాధ్యాయుల రిక్రూమెంట్ ఆపాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ఎండగడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11వేల పై చిలుకు ప్రభుత్వ ఉపాధ్యాయ టీచర్లను నియమించడం జరిగిందన్నారు. అనంతరం తిమ్మాపూర్ సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ రాచర్ల గొల్లపల్లి గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు 12లక్షలు మంజూరు చేయించినందుకు కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మన ప్రాంతానికి అధికారంలో ఉన్న లేకున్న మన వెన్నంటూ ఉండి ప్రజాహిత కార్యక్రమాల్లో, మన కష్ట సుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తి కేకే మహేందర్‌రెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వం సంక్షేమం వైపు సాగుతుందన్నారు. రాచర్ల గొల్లపల్లిలో 3 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని మరో 2 అంగన్వాడీ కేంద్రాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో మురికి కాలువ సమస్య ఉందని మురికి కాలువలు కూడా మంజూరు చేయించి నిధులు వచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహేబ్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి దేవయ్య, రాజన్నపేట సర్పంచ్ ముక్క శంకర్‌లు డైరెక్టర్లు సూడిది రాజేందర్, బందారి బాల్‌రెడ్డి, నంది కిషన్, రొడ్డ రామచంద్రం, ఎద్ల రాజ్‌కుమార్, పందిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



## రాజేశ్వరరావు విశేష సేవలందించారు

### సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కడారి రాములు

వేములవాడ (జనంసాక్షి)

వేములవాడ నియోజకవర్గ సీపీఐ పార్టీ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో పట్టణంలో సీపీఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ 100 సంవత్సరాల సీపీఐ పార్టీ పోరాటాలు ఎనలేనివని ఈ ప్రాంతంలో కూడా సీపీఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజేశ్వర్ రావు పేదలకు భూములు పంచడంలో, ఇండ్ల నిర్మాణంలో, హక్కుల పోరాటాల్లో సీపీఐ పార్టీ తరపున భాగస్వామ్యం ఎనలేనిదని గుర్తు చేశారు. రాబోవు రోజుల్లో సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా సిపిఐ పార్టీ అభ్యర్థులను నిలబెడతామని ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి, పట్టణ కార్యదర్శి, శ్రీ రాముల నర్సయ్య, రూరల్ మండల కార్యదర్శి ఎల్ల. దేవరాజ్, కోరేపు శ్రీను,కోరేపు, క్రాంతి, జయారపు గంగయ్య, దర్రా మల్లేశం, కుమ్మరి ప్రశాంత్ తదితర సీపీఐ నాయకులు సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య ఘటన



వేములవాడ (జనంసాక్షి): పట్టణంలో గురువారం తెల్లవారుజామున యువకుని దారుణ హత్య చోటుచేసుకుంది, ఘటన స్థలాన్ని రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సై రమేష్ పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల.ప్రకారం



నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్ (35) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు కోనయపల్లి రహదారిలో హోండా యాక్టివా షోరూం పక్కనే కత్తులతో విచక్షణా రహితంగా పొడిచి చంపారు. రషీద్ తలతో పాటు మొత్తం 20 చోట్ల దాడి గాట్లు ఉన్నాయని సమాచారం.హత్య చాలా పాశవికంగా జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడి మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య సిరిన్, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. దారుణ హత్య నేపథ్యంలో కుటుంబం కన్నీటి పర్యంతమవుతూ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రషీద్ గంగాధరలో డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తూ జీవనో పాధి పొందుతున్నాడు. వేకువజామునగుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరగా గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దారుణ హత్య వేముల వాడ పట్టణంలో తీవ్ర కలకలాన్ని రేపింది. దారుణ హత్యతో స్థానికులు భయాందోళనకు గురవు తున్నారు.



## రిపోర్టర్ పై దూర్భాషలాడిన డిఎస్పి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (జనం సాక్షి) ఓ రిపోర్టర్ పై పరుష పదజాలం వాడిన కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావుపై జిల్లా అడిషనల్ ఎస్పీకి టీ ఎస్ జే యు, ఎన్ యు జె (ఐ) సంఘాల నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. సదాశివనగర్ మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ రఫిక్ ఓ కేసు విషయంలో కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్ రావు దగ్గరికి వెళ్లాడు. తనను తాను పరిచయం చేసుకునే క్రమంలో నువ్వు ఎవరైతే నాకేంటి రా.. అంటూ ఇతర అసభ్య పదజాలంతో దూషించారు. ఒక జర్నలిస్టు పట్ల డిఎస్పీ తీరుపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్కల వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇలియాస్, కార్యదర్శి మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సాయిలు, శ్రావణ్, రఫిక్, అంజల్ రెడ్డి, నర్సాగౌడ్, మహేష్ గౌడ్, బాలాజీ, రాము, వినోద్, శ్రావణ్, రాజ్ కుమార్, ఆనంద్, భాస్కర్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల నూతన ఏపీవో నూనె రాజు..



చిగురుమామిడి, డిసెంబర్ 18 (జనంసాక్షి) చిగురుమామిడి మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నూతన ఏపీవోగా నూనె రాజు బుధవారం రోజున ఇంచార్జ్ ఏపీవో గా ఉన్న రాజయ్య స్థానంలో అధికార బాధ్యతలు చేపట్టారు. వీరు చొప్పదండి మండలం నుండి చిగురుమామిడి మండలానికి బదిలీపై వచ్చారు.



## బెల్ట్ షాపుపై జిల్లా టాస్కోర్స్ పోలీసులు దాడులు

### 67వేల మద్యం సీజ్, నిర్వహకుడిపై కేసు నమోదు..



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 18, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండలంలోని బండ లింగంపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న దాబాపై బుధవారం జిల్లా టాస్కోర్స్, ఎల్లారెడ్డిపేట పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. బండలింగంపల్లి గ్రామంలో కేసారి శ్రీనివాస్ అనే వ్యక్తి చట్టవ్యతిరేకంగా గ్రామ శివారులో దాబా నిర్వహిస్తూ అక్రమంగా మద్యం అమ్ముతున్నడనే సమాచారం మేరకు జిల్లా టాస్కోర్స్ సిఐ సదన్ కుమార్, ఎస్ఐ సుధాకర్, ఎల్లారెడ్డిపేట పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక దాడి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న 67వేల మద్యం సీజ్ చేసి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. జిల్లాలో దాబాలు, హోటళ్ళలో అక్రమంగా సిట్టింగ్లు పెట్టి మద్యం విక్రయించి అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడులలో పిఎస్ఐ లక్ష్మణ్, టాస్కోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, ఎల్లారెడ్డిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 18 జనం సాక్షి

మండల ఎంఆర్పిఎస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులుగా కుంటోళ్ల యాదయ్య, (పోచారం) మండల అధ్యక్షులుగా తొంట సాయిలు,(గోలి లింగాల,) అధికార ప్రతినిధిగా లింగంమొల్ల ఉషయ్య,(లింగంపల్లి )ఉపాధ్యక్షులుగా దావీదు,(పెద్ద ఆత్మకూర్ )ప్రధాన కార్యదర్శిగా కుంటోళ్ల రాజు, (పోచారం ) సహాయ కార్యదర్శిగా రాజీపేట రవి (మాల్తుమ్మెద) కోశాధికారిగా గడ్డమీది రాజయ్య (బొల్లారం )ప్రచార కార్యదర్శిగా కుంటోళ్ల నాగరాజు, (పోచారం )ముఖ్య సలహాదారులుగా బంధముల అశోక్, (లింగంపల్లి) ఎం.సామేల్ (చిన్న ఆత్మకూర్ ) లను ఎన్నుకున్నారు.



# ఈనెల 20న పెద్ద పల్లిలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో అమర ణనిరాహార దీక్ష

## ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని డిమాండ్



సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) : ఈనెల 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత విద్య భూమి ఇల్లు ఉపాధి వైద్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కు పూనుకున్నట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ జిల్లా కార్యదర్శి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ కుమార్ సుల్తానాబాద్ మున్సిపల్ ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఆషాడం ముఖేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ మైనార్టీలు ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గత కొన్ని నెలలుగా ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత విద్య వైద్యం ఇల్లు భూమి ఉపాధి కల్పించాలని తహసిల్దార్ మొదలుకొని జిల్లా కలెక్టర్ల వరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం స్పందించకపోవడంతో పార్టీ పిలుపు మేరకు మండల జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన ఇప్పటివరకు అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నట్లు వారు స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు కనీస సౌకర్యాలైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈ బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో అవేమీ పట్టించుకోకుండా సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు కావలసిన కనీస అవసరాలైన ఉచిత విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విషారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆషాడం విక్రమ్, క్యాదాసి రమేష్, రాజు, శనిగరం కృష్ణ, ఏ దుల్ల శంకరయ్య, మాతంగి రేవంత్, కుక్క అవినాష్ తో పాటు ధర్మ సమాజ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన మండల విద్యాశాఖ అధికారులు

పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత 9రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. అందులో భాగంగ బుధవారం సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మండల విద్యాధికారులు టి విజయ్ కుమార్ ఈ ఓదెలు టి విమల డి లక్ష్మి రిటైర్డ్ ఆర్జెడి ఎల్ సుహాసిని ఎమ్మెల్సీ అభ్యర్థి. డాక్టర్ రాజ్ కుమార్ ఎమ్మెల్సీ అభ్యర్థి సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు తనని ఎమ్మెల్సీగా గెలిపించినట్లయితే మీ సమస్యల పట్ల స్పందించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రెండు నిమిషాలు పాటించారు ర్యాలీగా వెళ్లి కొద్దిసేపు రాజహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జెఎసి అధ్యక్షులు తిప్పని తిరుపతి తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్,బి వెంకటేశం,కేజిబివి రాష్ట్ర నాయకులు రాజకుమార్,ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్పి పిటిఐలు స్పెషల్ ఆఫీసర్ సిఆర్టి పిజి సిఆర్టి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు భాస్కర్,నాగరాజు,ఏఎన్ఎం పిఈటి అకౌంటెంట్ నాన్ టీచింగ్,సిబ్బంది,యుఆర్ఎస్, సిఆర్టి లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం

# 26 వేలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



సుల్తానాబాద్, డిసెంబర్ 18 (జనంసాక్షి) : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారంవిధులు బహిష్కరించి సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26,000 ఇస్తామని, తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని , అదేవిధంగా సుల్తానాబాద్ మున్సి పాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 3 సంవత్సరాల సబ్బులు,బట్టలు,చెప్పులు,నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని, పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని , పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోస%శీ% డిసెంబర్ 21న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల వాగ్దానాల అమలుకు చర్యలు తీసుకొని మునిసిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు, పోరాటాలకు బాధ్యత వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య,రాజమల్లు,పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, లక్ష్మి, శ్రీనివాస్, మధు, నరసింగం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

రామడుగు(జనంసాక్షి): ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, మాదిగ ఉపకులకు న్యాయం చెయ్యాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్ సెమీమ్ ఆక్తర్‌కు రామడుగు మండలం ఎమ్మార్పీఎస్ పక్షాన బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీం కోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని కోరారు. ప్రక్రియ పూర్తయ్యేవరకు ఎలాంటి నియామకాలు గాని, నూతనంగా నోటిఫికేషన్లుగాని ఇవ్వ రాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజన్ వెంకట్ స్వామి రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ దండు అంజయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గజ్జల రాజేశ్వరి మహిళా నాయకురాలు లక్ష్మి గంగాధర మండల అధ్యక్షుడు గంగాధర రవి తదితరులు పాల్గొన్నారు



## గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు తాసిల్దార్ ముందు బైండోవర్

సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) : గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కెఎస్ఎస్ఎన్ రాజు, లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల గ్రామానికి చెందిన బొల్లి సమ్మమ్మ గత నెలలో గుడుంబా అమ్ముతూ పట్టుబడి గా తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో ఒక లక్ష కూచికత్తుపై బైండోవర్ ఐ తిరిగి మరల గుడుంబా అమ్మి బైండోవర్ పుల్లంగించినందుకు నోటీసులు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు అలాగే అదే గ్రామానికి చెందిన పల్లపు ఓదేలు గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో తాసిల్దార్ ముందు హాజరుపరచగా ఒక లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ మాట్లాడుతూ ఇకముందు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన అమ్మిన ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందివ్వాలని గుడుంబా విక్రయదారులు తయారుదారుల పై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవిసిబ్బందిరమణ, బీర్బల్, అరవింద్, దేవేంద్ర,లు పాల్గొన్నారు.

## ప్రమాదాన్ని పసిగట్టి కౌన్సిలింగ్ నిర్వహించిన ఏ ఎస్ ఐ హనుమంతరావు



సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) : లారీ పైన కూర్చుని ప్రయాణిస్తున్న కూలీలను పసిగట్టిన ఏఎస్ఐ హనుమంతరావు వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.విధి నిర్వహణలో మండలంలోని గర్రెపల్లి రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఏఎస్ఐ హనుమంతరావు ఉన్క లోడుతో వస్తున్న లారీని గమనించగా ఇతర రాష్ట్ర పోలీసులు లారీ పైన కూర్చుండి ప్రయాణిస్తుండగా, వెంటనే వారిని కిందికి దించి ప్రమాదకరమైన ప్రయాణం ప్రాణాల మీదికి వస్తుందని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇక మీదట లారీపైన కూర్చుండి ప్రయాణిస్తే కఠిన చర్యలు తప్పవని, పైన ఉన్నటువంటి కరెంటు వైర్లకు తాకితే ప్రాణానికే ప్రమాదమని కౌన్సిలింగ్లో తెలిపారు. ఏఎస్ఐ హనుమంతరావు లారీని గమనించడంతో కూలీలకు ప్రాణహాని తప్పిందని పలువురు ప్రశంసించారు.

# పారమిత విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కరీంనగర్, డిసెంబర్ 18 (జనంసాక్షి) :
విజ్ఞాన యాత్రలో భాగంగా పారమిత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన పాండవుల గుట్టను సందర్శించారు. పాండవులు అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు ఇక్కడ నివసించారని విశ్వసించబడే పాండవుల గుట్ట చరిత్రను గురించి తెలుసుకున్నారు. పాండవుల గుట్టలోని రాతి గుహలను, గుహల పై ఉన్న రాతి చిత్రాలను గురించి తెలుసుకుని గుట్ట చుట్టూ ఉన్న ప్రకృతి అందాలను తిలకించి ఆనందించారు. అక్కడి నుంచి విద్యార్థులు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన దేవాలయం చేరుకున్నారు. అక్కడ కాకతీయుల కాలం లో నిర్మించిన రామప్ప దేవాలయ చరిత్ర, శిల్పకళ వైవిధ్యాన్ని పరిశీలించి, ప్రతిమల దృశ్య కళను, దేవాలయ నిర్మాణంలో ఉపయోగించిన తేలికపాటి ఇటుకలు, శాస్త్రీయ సాంకేతికత గురించి గైడ్



సహాయంతో తెలుసుకున్నారు. ఈ విజ్ఞాన యాత్రపై పాఠశాల చైర్మన్ ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ, ఇలాంటి విజ్ఞాన యాత్రల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు సృజనాత్మకత, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు.



## బి సి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా యెల్లె బాబురావు..

గంభీరావుపేట డిసెంబర్ 18 (జనం సాక్షి):
బుధవారం రోజుహైదరాబాద్ లోని కేంద్ర బి సి రాజ్యాధికార సమితి కార్యాలయం లో, రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ సమక్షంలో, పలువురు బీసీ నాయకులు చేరినారు. ఇట్టి కార్యక్రమం లో బి సి రాజ్యాధికార సమితి కార్యవర్గ సభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, మేర్గు నాగభూషణం, రాష్ట్ర నాయకులు యెల్లె బాలకృష్ణ,పాల్గొన్నారు. మండలం కు చెందిన బీసీ నాయకులు యెల్లె బాబురావు, యెల్లె దేవేందర్, యెల్లె గంగారాం, మేర్గు రమేష్, శ్రీగాధ గణేష్, యెల్లె దేవేందర్, సామలేటి రాజేందర్ బి సి రాజ్యాధికార సమితి లో చేరినారు. వీరందరికి అధ్యక్షులు దాసు సురేష్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినారు. యెల్లె బాబురావు కు బీసీ రాజ్యాధికార సమితి లో కార్యవర్గ సభ్యులు గా నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## ఏ,,జోన్కు రైతులకు 60 రోజులు పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 18 జనంసాక్షి
మండలంలోని పోచారం ప్రాజెక్టు ఏ,,జోన్ రైతుల యాసంగి పంటల నిమిత్తం కోసం పోచారం ప్రాజెక్టు నీటి విడుదల విషయంపై బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగిందని ఇరిగేషన్ డిఈ.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులతో పోచారం ప్రాజెక్టు నీటి విడుదలపై చర్చించి ఏ,,జోన్ రైతుల యాసంగి పంట కోసం 60 రోజులపాటు నాలుగు విడతలు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.మొదటి విడత జనవరి ఫస్ట్ నుండి 15వ తేదీ వరకు నీటిని విడుదల చేసి పది రోజులు బంద్ చేయడం జరుగుతుందన్నారు.అలా నాలుగు విడతలు పదిహేను రోజులు నీటిని వదిలి పది రోజులు బంద్ చేయడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని ఏ జోను రైతులు పోచారం ప్రాజెక్టు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టులో 1462 అడుగులు 1.651 టిఎంసి నీళ్లు నిలువ ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇరిగేషన్ ఏఈ.అశ్విన్,మాజీ ఎంపీపీ దివిటి రాజదాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి,విట్టల్ రెడ్డి,దివిటి కిష్టయ్య,ఫారుక్,రవి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరికి బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులు

### -ఇరుముడి కట్టుకుంటున్న స్వాములు

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) : పట్టణములోని శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్ప స్వామి ఆలయంలో 41రోజులు పూర్తి చేసుకుని బుధవారం ఆలయంలో ఇరుముడి గురుస్వాములైన అద్దంకి సారంగాచారీ, కాల్వ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలచే పలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టారు. ఆనంతరం అయ్యప్ప స్వాములు తల్లిదండ్రుల ఆశీర్వచనాలు తీసుకుని శబరిమలైకి తరలి వెళ్లారు.



## 20న దీపాలంకరణ పోటీలు

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) : సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా దీపాలంకరణ ఈ నెల 20న దీపాలంకరణ పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహల పోటీలను నిర్వహించనున్నట్లు ఏరియా డిజిఎం (పర్సనెల్) ఎస్ అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆర్జీ-2 ఏరియా 8ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీలలోని ఉత్తమ పర్యావరణహిత గృహల ఎంపిక కమిటీ సభ్యులు సంధర్శనకు వచ్చి ఉత్తమ గృహాలను ఎంపిక చేస్తారు. కావున ఈ పోటీలో పాల్గొనే వారు 19న సా॥ 5 గంటలలోగా ఆర్జీ 2 ఏరియా పర్సనల్ విభాగంలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. వివరాలకు క్రీడీ సూపర్‌వైజర్ ఏం.నరేందర్ రెడ్డి సెల్: 9392866099 ను సంప్రదించాలని తెలిపారు. 20న డా॥ ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు సా.5 గంటలకు 8ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలకు దీపాలంకరణ పోటీలు దీపాలంకరణ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పై పోటీలలో గెలుపొందిన వారికి డా.ఏపిజె అబ్దుల్ కలామ్ స్టేడియం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో జీఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నారని తెలిపారు.



## ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### పాఠశాల సముదాయ సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారి..

రాయికల్ డిసెంబర్ (జనంసాక్షి): రాయికల్ మండలం లోని అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున పాఠశాల సముదాయ సమావేశం



నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాయికల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమాల గురించి, ఫ్లన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆదర్శ బోధనా పద్ధతుల గురించి చర్చించడం జరిగింది. మరియు బోధనోపకరణాలను తయారు చేసి ప్రదర్శించటం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి శ్రీ పతి రాఘవులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనతో పాటు పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మరియు విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రణాళికల ఆధారంగా బోధించాలని, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు సకాలంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మామిడాల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్, మండల రిసోర్స్ పర్సన్ ఉషకోల రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 20న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) :
మాతా రిసెర్చ్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంలో 20న 8 ఇంక్లైన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు ఆర్జీ-2 అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గం.ల నుండి మధ్యాన్నం 1 గంట వరకు సిఇఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారని తెలిపారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 50 కేజీల బియ్యాన్ని అందజేసిన మాజీ ఎంపీటీసీ దీ కొండ భూమేష్

సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :
నిరుపేద కుటుంబానికి చెందిన పున్నం రవీందర్ అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎంపిటిసి సభ్యులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దీకొండ భూమేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.



# జిల్లాలో గ్రంథాలయ సంస్థ బకాయిలు రెండు కోట్ల 45 లక్షల రూపాయలు

నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 18 జనం సాక్షి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల ద్వారా రెండు కోట్ల 45 లక్షల రూపాయలు జిల్లా గ్రంథాలయ సంస్థ పన్నులు బకాయిలు ఉన్నట్లు కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయ భవనం ఏర్పాటుకు కృషి చేస్తున్నానని తెలిపారు.గ్రంథాలయాన్ని 24 గంటల పాటు తెరిచి ఉంచి పాఠకులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.జిల్లాలో 19 శాఖ






గ్రంథాలయాలు ఉండగా బాన్సువాడ, గాంధారి, నాగిరెడ్డిపేట్,బీర్కూర్,మాచారెడ్డి మండల కేంద్రాల్లో గ్రంథాలయాలకు పక్క భవనాలు లేవని,త్వరలోనే పక్క భవనాలు నిర్మిస్తామని తెలిపారు.జిల్లాలో 22 గ్రంథ పాలకుల పోస్టులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఐదుగురు మాత్రమే రెగ్యులర్ గ్రంథ పాలకులు ఉన్నారని,మరో 8 మంది అవుట్సోర్స్ విధానంలో పని చేస్తున్నారని పేర్కొన్నారు.నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ భవనానికి కలర్లు,విద్యుత్ సదుపాయం,పుస్తకాలు తదితర సౌకర్యాలను కల్పిస్తామని,దాతల సహకారంతో గ్రంథాలయ భవన నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి,మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్,కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథ పాలకురాలు మౌనిక,నాగిరెడ్డిపేట ఇంచార్జ్ గ్రంథ పాలకుడు ఎం.ఏ.జాకీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి,విట్టల్ రెడ్డి,దివిటి కిష్టయ్య, నరసింహారెడ్డి,గోపాల్ ఫారుక్,గంపల వెంకయ్య, సుభాష్ రెడ్డి,నాగేశ్వర్,శ్రీరామ్ గౌడ్, ఈమామ్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్ల తనిఖీ..

గంభీరావుపేట డిసెంబర్ 18 (జనంసాక్షి):

గంభీరావుపేట మండల కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామంలో, బుధవారం రోజు సిడిపిఓ జి ఉమారాణి తనిఖీ చేశారు, పిల్లల పట్ల పౌష్టిక ఆహారం, సరిగా అందుతుందా లేదా అని, అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు వారి పట్ల ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు సూపర్వైజర్ రేణుక, టీచర్ రత్నమాల, ఆశ చంద్రకళ పాల్గొన్నారు.

## విద్యా, వైద్య, ఉపాధి హక్కుల కోసం పోరాడుదాం..

**- హైద్రాబాద్‌లో జరిగే ఏఐడీఆర్ఎం రెండవ జాతీయ మహాసభలు..**

**- కరపత్రాలు విడుదల చేసిన నాయకులు..**




గోదావరిఖని, జనంసాక్షి :

దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్నా అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరిచేరడం లేదని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోచం పేర్కొన్నారు.బుధవారం గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో జాతీయ మహాసభలు జనవరి 5, 6, 7 తేదీలలో హైదరాబాదులో జరిగే మహాసభలను పురస్కరించుకొని కరపత్రాలను విడుదల చేశారు.ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం ఏఐడీఆర్ఎం రెండవ జాతీయ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఎర్రల రాజయ్య, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తోడుపునూరి రమేష్‌కుమార్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల,ఏఐటియుసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, గంగారపు ప్రసాద్, జి.చంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు ఆహ్వానం..

గోదావరిఖని, జనంసాక్షి :

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రంలో రెండు అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా పేర్కొన్నారు.సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55శాతం మార్కులు (ఎస్సీ,ఎస్టీ) అభ్యర్థులకు 50శాతం మార్కులు కలిగి ఉండాలని, యూజీసీ నెట్/సెట్, పీహెచ్‌డీ కలిగి అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 19 చివరి తేదీ అని పేర్కొన్నారు.దరఖాస్తులను నేరుగా కళాశాలలో సమర్పించాలని తెలిపారు.



## నేత్రదాత రామయ్య సంస్మరణ సభ..

గోదావరిఖని, జనంసాక్షి :

నేత్రదాత యంబాడి రామయ్య సంస్మరణ సభను ఓదెలలోని ఆయన నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు.అతిథులుగా విచ్చేసిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కుమారుడు లత-కుమార్, కూతురు, అల్లుడు, చింతం పోష క్క, నారాయణ,తల్లి రాజవ్వకు జ్ఞాపికను అందజేశారు.బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై భీష్మాచారి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యంబాడి కుమార్ మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఎందరో నేత్ర,అవయవ లేమి బాధితులకు కొత్త జీవితాలను ప్రసాదిస్తూ వైద్య పరిశోధనకు శరీరదానం చేయించడం గొప్ప విషయమని అన్నారు.తండ్రి నేత్రాలు దానం చేయడం కుటుంబానికి ఎంతో తృప్తి నిచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశ్వర్లు, నవీన్, కె.ప్రసాద్, వినోద్ పాల్గొన్నారు.

## వివాహ వేడుక హాజరైన చల్మెడ

కోనరావుపేట(జనంసాక్షి):

కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందాల శ్రీనివాస్ కూతురి వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ చౌరస్తాలో స్పెషల్ వెహికల్ చెకింగ్..

### సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి :



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాలతో బుధవారం మున్సిపల్ చౌరస్తాలో స్పెషల్ వెహికల్ చెకింగ్ చేశామని గోదావరిఖని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్ పేపర్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు చెక్ చేయడం జరుగుతున్నదని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌చేయడం జరుగుతున్నదని తెలిపారు.వాహనదారులు వాహనాన్ని నడుపుతున్నప్పుడు కచ్చితంగా పైన తెలిపిన పత్రాలను కలిగి ఉండాలని కోరారు.మత్తుపానీయాలు సేవించి వాహనాలు నడపరాదని.. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోరారు.

## దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు చేపట్టండి..

**- బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్..స్టాండింగ్ కమిటీ సేఫ్టీ సభ్యులు లక్ష్మారెడ్డి..**

గోదావరిఖని, జనంసాక్షి :



2 సంవత్సరాల తర్వాత స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సమావేశం డిల్లీలో బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం బుధవారం నిర్వహించారు.సమావేశానికి బీఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్త బొగ్గు గనులలో 80 మంది ఉద్యోగులు విధి నిర్వహణ గని ప్రమాదంలలో మరణించారన్నారు. ప్రమాదాలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నష్టపరిహారం పెంచాలని,మైనింగ్ ఏరియాల సరిహద్దులలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని కోరారు.సీఎంపీఎఫ్ కుంభకోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించాలన్నారు.పెన్షన్ ఫండ్ నష్టాల్లోకి పోకుండా చర్యలు వెంటనే చేపట్టాలని, మెరుగైన వైద్య సదుపాయం కోసం అన్ని కంపెనీలలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమం, నివాసం కొరకు పాత క్వార్టర్స్ బదులు, నూతన నవీకరణ క్వార్టర్స్ నిర్మించటానికి ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధానకార్యదర్శి యతిపతి సారంగపాణి తెలిపారు.



## మధుమాలంచ కళాశాల విద్యార్థులకు అవగాహన

బోధన్, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) :
మహిళ శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బోధన్ లోని ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ జిల్లా మిషన్ సమన్వయకర్త పి స్వప్న మాట్లాడుతూ, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కేంద్రంలో యుక్త వయసులో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు వృత్తి నైపుణ్యం విద్యపై శిక్షణ నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు వాటి వివరాలు తెలియ జేస్తూ జిల్లా మహిళా సాధికారత కేంద్రం చేస్తున్నటువంటి అన్ని కార్య క్రమాల గురించి వివరించారు. అదేవిధంగా ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కేంద్రం మేనేజర్ మహేష్ మాట్లాడుతూ, కేంద్రంలో గల శిక్షణల గురించి అదే విధంగా అప్లికేషన్ ఫామ్ ఫిల్లింగ్ గురించి అక్కడ కల్పించే వసతుల గురించి అందించే కోర్సుల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన మొబలైజర్ ప్రదీప్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, 120 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్లపల్లి నాగరాజును సన్మానించిన కవ్వంపల్లి..



జమ్మికుంట, డిసెంబర్ 18 (జనం సాక్షి): ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కు సూచించారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తర్వాత మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కచ్చితంగా యువకుల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్,చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలపై, ట్రాఫిక్ రూల్స్ పై, సైబర్ నేరాల పట్ల అవాహన కార్యక్రమం

గాంధారి డిసెంబర్ 18 జనం సాక్షి
సదాశివనగర్ పరిధిలో పద్మాజివాడి స్కూల్ నందు ప్రోగ్రాం నిర్వహించనైనది.కార్యక్రమములో కళాబృందం, షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన కల్పించనైనది. నార్కోటిక్ టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా 8712671111, షీటీం నెం.8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు, కాల్ చేసి వినియోగించు కోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్స్100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ఇట్టి కార్యక్రమానికి పి యస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికైన మున్నూరు కాపు నూతన కమిటీ



బిచ్కుంద డిసెంబర్ 18 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో బుధవారం రోజు తెలంగాణ మున్నూరు కాపు యువత కమిటీని రాష్ట్ర యువ అధ్యక్షుడు బండి సంజీవ్ పటేల్ వనమాల ప్రవీణ్ కుమార్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పాటిల్ డోంగ్లి శ్రీనివాస్ పటేల్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బుడాల గంగరాజు అలాగే బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము ధనుంజయ్ పటేల్ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల మున్నూరు కాపు అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. బిచ్కుంద మండల అధ్యక్షునిగా పెరిశెట్టి విష్ణు పటేల్ అలాగే ఉపాధ్యక్షుడు పానాది రఘు పటేల్ ప్రధాన కార్యదర్శి పోకల అఖిల్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్, కార్యదర్శి పస్కే సంజీవ్, ఇంగు రాము, అనంతపల్లి ప్రభాకర్, లింగం బాలు, బాస బాలకృష్ణ లను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు యువత బొగుడ మీదిసాయి, నవీన్, బాలు, గణపురం సాయి, గడ్డం అనిల్, గడ్డం మారుతి, బాలు తదితర మున్నూరు కాపు యువత పాల్గొన్నారు.



## నీటి సమస్య తీర్చిన మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (జనం సాక్షి)
కామారెడ్డి పట్టణంలోని 41వ వార్డులో నీటి సమస్య ఉందిని చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్స్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, పంపరి లతా శ్రీనివాస్, పిడుగు మమత సాయిబాబా,వనిత రామ్మోహన్, జిల్లా సెక్రటరీ పంపరి లక్ష్మణ్, సీనియర్ల నాయకులు, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు డైరీల వితరణ




ఆర్మూర్, డిసెంబర్ 18 ( జనం సాక్షి):
ఆర్మూర్ న్యాయవాదులకు సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు 2025 క్యాలెండర్ డైరీలు, బ్యాగ్స్ బుధవారం అందించారు. గత మూడు సంవత్సరాలుగా న్యాయవాదులకు డైరీలో అందిస్తున్న అధ్యక్షుడికి ఆర్మూర్ బార్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య, సీనియర్ న్యాయవాదులు భూపతిరెడ్డి,న్యాయవాదులు రంగారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,విజయలక్ష్మి,గటడి ఆనంద్, ప్రవీణ్, నందన్, అజిత్, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణ చర్యలపై అవగాహన సదస్సు జూనియర్ కళాశాల

గాంధారి డిసెంబర్ 18 జనం సాక్షి
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మోడల్ స్కూల్ ఎదుట నేషనల్ హైవే అధికారులు. స్థానిక సీఐ సంతోష్ కుమార్, ఎస్సై రంజిత్, నేషనల్ హైవే జంక్షన్ వద్ద ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీలక పాత్రలలో సీసీటీవీ మానిటర్గా ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు. కళాశాలలో, పాఠశాలలో, వద్ద హెచ్చరిక బోర్డులు సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు, పాల్గొన్నారు.



# ఎన్నికల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 18 (జనం సాక్షి)
ఎన్నికల్లో అన్న భోజనం కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 10.000 రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ అన్నారు. భుదవారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవేతనం గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని ఎన్నికలు హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 10000 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా మద్యాహ్నబోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెను పెండింగ్లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారన్నారు. అప్పుల పాలవుతున్నారని, తెచ్చిన అప్పులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో చేసిన వాటికి బిల్లు రాలేదు పైగా రాగి జావా పోయాలని బిల్లు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే బిల్లులు విడుదల చేయాలనీ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా కొన్ని జిల్లాల్లో మండలంలో మాత్రం ఇస్తున్నారన్నారు. అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదని కొన్ని జిల్లాలలో అమలు జరగడం లేదన్నారు.లేనిపక్షంలో ఈ ప్రభుత్వంపై పోరాటం చేయవలసిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు మధ్యాహ్న భోజన జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, వెంకటేష్, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సర్వసతి, సోమలింగం, సరస్వతి, వనజ, దుర్గయ్య, రాజమణి, ప్రభు, శ్రీనివాస్,భాస్కర్, షబ్బీర్, రామచంద్రం, కాశిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల అరెస్టుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి జేఏసీ వినతి




బోధన్, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 17న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా అరెస్టు చేయించాటన్ని నిరసిస్తూ బుధవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి తమ హక్కులు కాపాడాలని, రాజ్యాంగంను కాపాడాలని పంచాయతీ కార్మిక సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు కనీసవేతనాలు అందక, వారసత్వంగా గ్రామ పంచాయితీలకు బానిసలుగా పనిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతంలో రాజ్యాంగ కల్పించిన హక్కులు అడగటానికి కూడా ప్రభుత్వం అనుమతించకపోవటం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన హక్కులు పరిష్కారం చేయాలని, కనీసవేతనాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇన్స్యూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని, విద్య అర్హతలను తగిన విధంగా ప్రమోషన్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు సాగర్, మల్లేష్ టీయుసిఐ, నాయకులు పొశెట్టి, విజయ్ పటేల్, శివయ్య, బాబురావు, నాగనాథ, శ్రీనివాస్, పాషా, చందు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజేశం గౌడ్ ను సన్మానిస్తున్న డైరెక్టర్

ముస్తాబాద్ డిసెంబర్ 18( జనం సాక్షి)

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపూరావు వెళ్లడంతో వైస్ చైర్మన్ మేరుగు రాజేశం గౌడ్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం డైరెక్టర్లు కట్ట బాబురావు గన్నె నరసింహులు గంభీరావుపేట బాలమల్లు మాధవరావు వెంకట్రెడ్డి సహకార సంఘ సిబ్బంది చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మెరుగు రాజేష్ గౌడ్ ను అభినందించి శాలువా కప్పి సీట్లు పంచారు.

# ఆలయ భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే

### వేణుగోపాలస్వామి ఆలయానికి పూర్వ వైభవం

### పునర్నిర్మాణ పనులకు భూమిపూజ: ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



శంకరపట్నం డిసెంబర్ 18 జనం సాక్షి:
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయానికి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కవంపల్లి సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన నిర్వహించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో ప్రాశస్త్యం గల వేణుగోపాల స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని, అందులో భాగంగానే రూ.50 లక్షల దేవాదాయ నిధులతో ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాక అదనపు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు, తనుకు ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి బొంగోని శ్రావణ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆడెపు అజయ్, ఉపాధ్యక్షుడు పూరేళ్ళ ప్రశాంత్, కార్యదర్శి గండికోట రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, నాయకులు గుర్రం రామస్వామి, గౌడిశాల రాజ కొమురయ్య, గుర్రం బుచ్చయ్య, బొంగోని శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, బొంగోని తిరుపతి, గోడిశాల ప్రవీణ్, గౌడిశాల శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు తణుకు తిరుపతయ్య, గోపు శ్రీనివాస్ రెడ్డి, తణుకు ఓంకారం, కొత్తపల్లి రవి యాదవ్, తనకు సత్యనారాయణ, గుర్రం శ్రీకాంత్, తనకు కుమారస్వామి, సముద్రాల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పర్లపల్లి నాగరాజును సన్మానించిన కవ్వంపల్లి...



జమ్మికుంట, డిసెంబర్ 18 (జనం సాక్షి):
ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కు సూచించారు ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తర్వాత మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. కచ్చితంగా యువకుల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్,చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అరెస్టులతో గ్రామపంచాయతీ కార్మికులను ఆందోళన పోరాటాలను ఆపలేరు....

## యూనియన్ అధ్యక్షుడు భూర శ్రీనివాస్..



తంగళ్ళపల్లి డిసెంబర్ 18 (జనం సాక్షి).
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్లిన కార్మికులను అరెస్టు చేయడానికి ఖండిస్తూ తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేసి, ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, రమేష్ చంద్ర మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కై డిసెంబర్ 17వ తేదీన చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి బయలుదేరారు. వీరిని పోలీసులు అక్రమంగా, నేరస్తుల వలె అరెస్టు చేశారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు తమ పెండింగ్ వేతనాలు, పని భద్రత, ప్రమాద బీమా, పీఎఫ్ ,ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమాలు చేస్తుంటే వాటిని కూడా పోలీసులతో ప్రభుత్వం అణచివేస్తుందని పేర్కొన్నారు. గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి వెట్టిచాకిరికి గురవుతున్నారని తెలిపారు. జీతాలు సమయానికి అందగా కుటుంబాలను నెట్టుకు వస్తున్నారని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయి వారోత్సవాలు కూడా జరుపుకుంటున్నారని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కరోణ సమయంలో గ్రామాన్ని పరిశుభ్రత విషయంలో, ప్రజల ఆరోగ్య విషయంలో వాళ్ళు చేస్తున్న కృషి వెలకట్టలేనివని అన్నారు. ఇకనైనా కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేదంటే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూర శ్రీనివాస్, కంసాని రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దిల్ రాజును అభినందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) : రాష్ట్ర సినిమాటోగ్రఫీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన దిల్ రాజును బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు దిల్ రాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



# మిషన్ భగీరథ తరహాలో ఇంటర్‌నెట్ సేవలు

## కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ..

ముత్తారం డిసెంబర్ 18(జనంసాక్షి) ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఫైబర్ ఇంటర్‌నెట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇంటింటికీ ఫైబర్ ఇంటర్‌నెట్ సేవలను అం దించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పనులను గత కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి, ఐ టి శాఖ మంత్రి కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శ్రీధర్ ప్రారంభించారు. ఇది మంథని నియోజకవర్గంలో మొట్టమొదటి సారి ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలోని ఇంటర్‌నెట్ సామగ్రిని బిగించారు. ప్రస్తుతం అన్ని వార్డులలో గ్రామ పంచాయతీల్లో ఇంటర్‌నెట్‌ను కనెక్ట్ చేసేందుకు ఫైబర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తారం మండలంనో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ దొడ్డ బాలాజీ మాట్లాడుతూ మొదటి విడత లో భాగంగా గ్రామ పంచాయతీలను లక్ష్యంగా చేసుకొని పనులను మొదలు పెట్టారు. మిషన్ భగీరథ మాదిరిగా ఇంటింటికీ ఇంటర్‌నెట్ అందించడమే లక్ష్యంగా పనులను నిర్వహించడం జరుగుతుందని. మిషన్ భగీరత పైపులైన్‌తో పాటు ఫైబర్ ఇంటర్‌నెట్ వైర్ల కోసం మరో లైన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పనులు త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు .





## తెలంగాణ సహకార యూనియన్ మహాజన సభకు హాజరైన మిద్దె నరేందర్

ఎడపల్లి, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) :

హైదరాబాదులో బుధవారం జరిగిన తెలంగాణ సహకార యూనియన్ మహాజన సభకు ఎడపల్లి మండలం జాన్కంపేట్ సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ హాజరయ్యారు. ఆయనతోపాటు ప్రతినిధులు మార గంగారెడ్డి, మానాల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సహకార సంఘాల పనితీరు, అభివృద్ధి అంశాలపై వక్తలు పలు సలహాలు, సూచనలు చేయడం జరిగింది.

## అర్హులైన భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, (జనంసాక్షి) :

నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హై వే కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరైన నష్ట పరిహారం అందించాలని కోరుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరబాబు కు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వినపతిపత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన సుమారు 20మంది భూ నిర్వాసిత బాధిత రైతులతో మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి ఇక్కడి రైతుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భూ నిర్వాసిత రైతులకు నష్టం జరగకుండా నిజమైన రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం అందించాలని ఆయన మంత్రి శ్రీధర్ బాబును కోరారు. అర్హులైన రైతులందరికి ప్రభుత్వం ద్వారా సరైన నష్ట పరిహారం అందేలా తగు చర్యలు చేపడతానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ వెంట పుట్ట పాక గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాట్లపల్లి సంతోష్, శీలం ప్రభాకర్, సవాయి గణేష్, ఈసంపల్లి చంద్రమూర్తి, మిట్ట రాజశేఖర్, రేసు అచ్చిబాబు, రొడ్డ సాయి కృష్ణ, రైతులు ఉన్నారు.

## పొట్ల మల్లయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మంథని, (జనంసాక్షి) :

మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య బిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువరానివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య విగ్రహాన్ని పుట్ట మధు ఆవిష్కరించారు. మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు పలికి గెలుపులో కీలక పాత్రలు వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కమాన్ పూర్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, టిఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, అలాగే పెండ్లి నారాయణ రాచకొండ రవి నీలం శ్రీనివాస్ చిందం తిరుపతి కొయ్యడ కుమార్ తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## బేడ బుడగ జంగాల కమ్యూనిటీకి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**మాలమాదిగలతో కలపకుండా ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలి**

**ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు వినతి**

హుజురాబాద్, డిసెంబర్ 18 (జనంసాక్షి) :

మాల మాదిగలతో కలపకుండా బేడ బుడగ జంగాల కమ్యూనిటీకి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఐదు శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలోబుధవారం ఆ సంఘ నాయకులు ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ...ఎస్సీ ఉప కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగం కులానికి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న వారిలో ఇప్పటికీ పూరి గుడిసెలలో నివసిస్తున్న మా బేడ బుడగ జంగా కులానికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 30% కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో బేడ బుడగ జంగా కులానికి వెయ్యి గజాల స్థలం ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈరోజు ఈ మేరకు ఎస్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ కి, వారి బృందానికి బేడ బుడగ జంగం జన సంఘం తరఫున వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, గౌరవ అధ్యక్షులు తుర్పాటి లింగయ్య, కార్యవర్గ సభ్యులు రేవెల్లి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు చింతల అంజి, కుల పెద్ద మనుషులు నూనె మల్లయ్య, సిరిగిరి రాజయ్య, సిరిగిరి వెంకటేష్, భూతం రవీందర్, రమేష్, భూతం అంజి, తురుపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21న కమాన్ పూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

మంథని, (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ ఆవరణలో ఈనెల 21 శనివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా నాయకులు మచ్చగిరి రాము తెలిపారు. కరీంనగర్ కు చెందిన ప్రముఖ హాస్పిటల్ ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కమాన్ పూర్ గ్రామ ప్రజలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళలకు ఆటల పోటీలు



రామగిరి, డిసెంబర్ 18(జనంసాక్షి) :

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక సి.ఇ.ఆర్ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకరరావు, శ్రీమతి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళలకు, పిల్లలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపిఎం గుర్రం శ్రీహరి, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, రవి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ నిర్మాణ భూమి పూజ

శంకరపట్నం డిసెంబర్ 18 జనం సాక్షి:

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమము నిర్వహించారు. రూ. 12.60లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మాణ పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, మండల యూత్ నాయకులు ఎండి హిసామొద్దీన్, ఎండి షారుక్, గ్రామస్తులు కొమురయ్య, సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు



మంథని, (జనంసాక్షి) :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ఒకరోజు నిరసన దీక్ష లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు అమలు చేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారని, కార్మికులు ఓపిక పట్టారని యూనియన్ ఆధ్వర్యంలో అనేక రూపాలలో పోరాటాలు చేసిన ప్రభుత్వం నుండి స్పందన లేదని అన్నారు. అలాగే మంథని మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి పెంచిన వెయ్యి రూపాయల వేతనం అమలు కావడం లేదని, అలాగే కార్మికులకు సబ్బులు నూనెలు, చెప్పులు, దుస్తుల కూలి డబ్బులు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే ఇవ్వాలని ఎన్ ఎం ఆర్ కార్మికులను కాంటాక్ట్ పద్ధతిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షత వహించగా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెటంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్యలు మద్దతు తెలియజేయగా మున్సిపల్ యూనియన్ నాయకులు చేపకుర్తి చందు, సింగారపు గట్టయ్య, ఎడ్లపల్లి రాజయ్య, పోచమ్మ, భాగ్య, సుక్కమ్మ, తదితరులు పాల్గొన్నా



## ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి..

**మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య**

జమ్మికుంట, డిసెంబర్ 18 (జనం సాక్షి):
ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రత్యేక పర్యటన చేస్తూన్న ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ రిటైర్డ్ జస్టిస్ ని కలిసి ఏబిసిడి వర్గీకరణ చేయాలని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య వకీల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వకీల్ సదానందం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వ్యాప్తంగా అంటే రాష్ట్రము యూనిట్ గా వెంటనే అమలు చేయాలి అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్ల లో ఎవరి వాటా వారికి చెందే విధంగా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి అట్టి కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మట్టిల తిరుపతి, మారేపల్లి ప్రభాకర్, మోరే కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె ప్రకృతి వనాన్ని వైకుంఠధామని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

మెట్ పల్లి , డిసెంబర్ 18 ,(జనం సాక్షి)
బుధవారం నాడు మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని , వైకుంఠధామం మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని వివిధ పండ్ల మొక్కలను మరియు పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠధామం లో తిరుగుతూ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు శుభ్రపరచాలని ఎంపీడీవో మరియు ఎంపీ ఓ కు ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ పరిశీలించి. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని. అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో, శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కంపెనీ లెవెల్ ఫైనల్ కు ఆర్ జి-1 అండ్ ఆర్ జి. 2..

గోదావరిఖని, జనం సాక్షి:
డబ్ల్యూ పి ఎస్.. జిఏ బెల్లంపల్లి ఆధ్వర్యంలో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో అర్జీ 1 అండ్ 2 జట్టు, కొత్త గూడెం అండ్ కార్పొరేట్ జట్టు పై అద్భుత విజయం సాధించి ఫైనల్ లోకి దూసుకెళ్లింది. జట్టును మేనేజర్ కొక్కిరాల శ్రీనివాస్ అభినందించి ఫైనల్ మ్యాచ్ కి అల్ ది బెస్ట్ చెప్పారు. ఆర్.జి 1 జియం లలిత్ కుమార్, ఆర్.జి 2 బండి వెంకటయ్య, టీం సూపర్వైజర్లు నరేందర్ రెడ్డి,రమేష్, టీం సహాయకులు కిషోర్ పలువురు అభినందించారు.





## కోదండ రామాలయంలో పూజలు

జగిత్యాల బ్యూరో ,డిసెంబర్ 18,(జనం సాక్షి)
జగిత్యాల జిల్లా కేంద్రంలో ధనుర్మాసం సందర్భంగా మహిళలు, భక్తిశ్రద్ధలతో భక్తులు ధరూర్ క్యాంపు లోని కోదండ రామాలయంలో వేకువ జాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు తీర్చిదిద్దారు.

## ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కలిసిన

### - జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్..

జగిత్యాల బ్యూరో ,డిసెంబర్ 18,(జనం సాక్షి)
జగిత్యాల నియోజకవర్గానికి టూరిజం ప్రాజెక్ట్ మంజూరు చేయాలని, జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పెట్ లో నగర్ వన్ ప్రాజెక్ట్, బీర్ పూర్ మండల రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరగా ,మంత్రి సానుకూలంగా స్పందించి , టూరిజం ప్రాజెక్ట్ ,నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.



## సమగ్ర శిక్ష దీక్షకు సంఘీభావం..



రాజన్న సిరిసిల్ల జిల్లా బ్యూరో, డిసెంబర్ 18, (జనంసాక్షి):
సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్ష బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో సీసీఓ గా విధులు నిర్వహించే హైమావతి మంగళవారం దీక్ష అనంతరం గుండెపోటుతో మరణించారు. ఉదయం దీక్ష ప్రారంభం కాగానే ఆమె మృతికి సంతాపంగా మౌనం పాటించి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ చౌరస్తా నుంచి రగుడు చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, బండారి రాజ్ కుమార్ సతీమణి సాయి కృష్ణ ప్రియ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు దేవేందర్, తుమ్మ రాజేందర్, ఆకుల శ్రీనివాస్, చెర్ల రాజు, రఘు, నగేష్, శ్యామల, సంతోషి, చైతన్య, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్వానం..

ఇబ్రహీంపట్నం ,డిసెంబర్ 18,(జనం సాక్షి)
గంగమ్మ జాతర మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అందజేశారు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎర్దండి కాంగ్రెస్ నాయకులు కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లక్కడి నర్సవ్వ , మాజీ మండల అధ్యక్షులు నాచుపల్లి రాజకుమార్ , గుజ్జుల శ్రీనివాస్ , ముద్దుల గంగిరెడ్డి పాల్గొన్నారు.

